హిమబిందు

ఎమ్. డి. చైతన్య

ఆ అమ్మాయి అందంగా వుంది. ఇరవై ఏళ్ళుంటాయి.

గుండ్రని ముఖం.

విశాలమైన ఫాలభాగం.

పద్మములవంటి కళ్ళు.

కోటేరులాంటి ముక్కు.

బంగారపు రంగు మేనిచ్ఛాయ.

ఆమె పేరు రమణి.

ఎర్రని ఓణీ, తెల్ల జాకెట్టు, తెల్లపూల లంగా ధరించి వుంది.

పిరుదల వరకు వ్రేలాడుతున్న జడలో గులాబి పువ్వు తురుముకుంది.

చేతిలో పుస్తకాలను చూసి — ఎవరైనా కాలేజీ స్టూడెంటు అని తేలికగా అంచనా వేయవచ్చు.

ఆ అమ్మాయి యస్.జి. కాలేజీనుంచి బయటికొచ్చి-కాలేజీ యెదురుగా వున్న క్యాంటిన్ లో దూరింది.

ఆ అమ్మాయిని మరో యువకుడు వెంబడిస్తున్నాడు. అతని పేరు యువరాజు.

యువరాజు ఆ అమ్మాయిమీద మనసుపడ్డాడు. "ఐ లవ్ యూ!" అని అనాలనుకుంటున్నాడు. కానీ ధైర్యం చాలడంలేదు.

అయినా ఆ అమ్మాయిని వెంబడించి తన మనసులోని మాట చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

క్యాంటిన్‌లోకి సాధారణంగా అమ్మాయిలు ఎవ్వరూ రారు. చాలా కొద్దిమంది మాత్రమే వస్తారు.

అందులో రమణి ఒకతి.

క్యాంటిన్‌లోకి వెళ్ళి 'ఖలాకన్' ఆర్డరు చేసింది.

అయిదు నిమిషాలు గడిచిపోయాయి.

'ఖలాకన్' వచ్చే జాడ కనిపించలేదు.

సర్వర్ అశ్రద్ధకు రమణికి కోపమొచ్చింది.

ఖాళీ సిల్వర్ నీళ్ళ గ్లాసుతో-గ్లాసు బద్దలైపొయ్యేట్లు టేబిల్ మీద బాదేసింది.

హోటల్ ప్రొప్రయిటర్ పరుగెత్తుకొచ్చాడు.

ఆ వెనుకే ఓ సర్వర్ పరుగెత్తుకొచ్చాడు.

అతని వెనుక మరో సర్వర్ పరుగెత్తుకొచ్చాడు.

ఒకడు ఖలాకన్ తెచ్చాడు.

ప్రొప్రయిటరు నోరు మెదపలేదు.

సర్వర్ గమ్మున ప్లేటు అక్కడ పెట్టేసి వెళ్ళిపోయాడు.

రమణి తలెత్తి విసుగ్గా వాళ్ళవైపు చూసి తినడం ప్రారంభించింది.

దూరంగా కూర్చుని తమాషా చూస్తున్న యువరాజు "అబ్బో, ముదురే!" అనుకున్నాడు.

క్యాంటిన్‌లో మొగవాళ్ళంతా రమణివైపే చూస్తున్నారు.

రమణి అదంతా ఏమీ పట్టించుకోకుండా - తింటూ కూర్చుంది

'ఖిలాకన్' తినడం పూర్తవ్వగానే - కాంపిల్ ఖారా పెట్టి - "ఇంకా ఏం కావాలమ్మా!" అని అడిగాడు సర్వర్.

"టీ పట్రా!" అంది.

క్షణంలో టీ వచ్చేసింది.

రమణి టీ త్రాగి బిల్ పేచేసి బయట పడింది.

ఆమె శివాజీ నగరువైపు వెళ్తోంది.

యువరాజా చేతిలో సైకిలుంది.

వంద గజాల దూరంలో వుండి - ఆమెను వెంబడిస్తున్నాడు.

సెంటర్‌కు సమీపంలో వున్న ఓ వీధిలోకి వెళ్ళింది రమణి.

యువరాజా గౌతమ్ జనరల్ స్టోర్స్ కార్నర్ దగ్గర సైకిలు ఆపి వీధిలోకి చూస్తూ నిల్చున్నాడు.

అక్కడ నిల్చుంటే - వీధి చివర వరకు వున్న ఇళ్ళన్నీ కనిపిస్తాయి.

రమణి ఓ పెద్ద గేటువున్న ఇంట్లో దూరింది.

ఆ ఇల్లు యువరాజుకు బాగా తెలుసు.

అందులో దాదాపు అరడజనుకుపైగా పోర్షన్లు వున్నాయి. అన్నీ అద్దెకిస్తారు.

అంటే - రమణి అద్దె ఇంట్లో వుందన్నమాట.

అద్దె ఇల్లు ఖాళీగా వుందేమోనన్న నెపంతో అక్కడికి వెళ్ళవచ్చు.

యువరాజు సైకిలు ఎక్కాడు.

గేటు తెరుచుకొని లోనికి వెళ్ళాడు.

ఆ ఇంట్లో చేదుడు బావి వుంది.

రమణి చేదుడు బావి దగ్గరకువెళ్ళి ముఖం కడుక్కొంటోంది.

యువరాజు ఆమె దగ్గరికెళ్ళి—

"ఏమండీ!" అన్నాడు.

ముఖం కడుక్కొంటున్నదల్లా — తలెత్తి చూసి—"ఏమిటి?" అన్నది.

నీటి బిందువులు ఆమె ముఖంమీదపడి - ముత్యాల్లా మెరుస్తున్నాయి.

ఆమెను అలా చూస్తుంటే - వడ్డాది పాపయ్య చిత్రంలా అందంగా కనిపించింది.

"ఇక్కడ గదులు యేమైనా ఖాళీగా వున్నాయండీ" అని అడిగాడు.

"ఉండండి, చెప్తాను!" అంటూ ఆమె టవల్ తో ముఖం తుడుచుకొని.

"ఆఁ ఇప్పుడు చెప్పండి!" అని అడిగింది.

"అదేనండి! గదులు.."

"చూడు మిస్టర్, నువ్వు మన కాలేజీలో చదువుతున్నావని నాకు తెలుసు. ఇందాక నాకు కాలేజీ గేటు దగ్గర కనిపించావు, తర్వాత క్యాంటిన్ లో కనిపించావు, ఆ తర్వాత గౌతమ్ స్టోర్సు దగ్గర కనిపించావు మళ్ళీ ఇక్కడకూడా తయారయ్యావు. ఏమిటి నీ ఉద్దేశం!"

యువరాజు ఖంగుతిన్నాడు. ఆమె తనను గమనించలేదు అనుకున్నాడు. కానీ తెలివిగల పిండం. ఓ కంట తనను కనిపెడుతూనే వుందన్నమాట.

"ఆహా! నీ ఉద్దేశ్యమేమిటో ఫ్రాంక్‌గా చెప్పేయ్! నే నేమీ అనుకోను" అన్నది.

"చెప్పమంటారా?" భయపడుతూనే అన్నాడు.

"చెప్పండి!"

అతను ధైర్యాన్ని కూడగట్టుకొని—

"ఐ లవ్ యూ!" అన్నాడు.

రమణిలో ఎలాంటి చలనం లేదు.

"అయితే నన్నేం చేయమంటావు?" అన్నది.

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నప్పుడు, మీరు కూడా నన్ను ప్రేమించాలి! ప్రేమిస్తే ధన్యుణ్ణి!"

"ఓ. కె. ప్రేమిస్తాను. పెళ్ళి చేసుకుంటావా?" అన్నది ఎగతాళిగా.

"ఓ, చేసుకుంటానండీ!"

"సరే! బాగానే వుంది. పెళ్ళి చేసుకుంటావు, మరి నన్ను ఎలా పోషిస్తావు? నిన్ను నువ్వు ఎలా పోషించుకుంటావు? పుట్టబోయే పిల్లలను యెలా సాకుతావు చెప్పు మరి!" అని అడిగి ఆమె తన గదిలోకి దారి తీసింది.

యువరాజు ఆమె వెనకాలే వెళ్ళాడు.

"నేను అవన్నీ ఆలోచించలేదండి!"

రమణి నవ్వింది.

"ఆలోచించలేదా? ఆలోచించవని నాకు తెలుసు, ఇక వెళ్ళిరా!"

యువరాజు యిబ్బందిగా ఫీలయ్యి అక్కడ్నుంచి కదిలాడు.

"మిష్టర్ ...." అంటూ పిలిచింది.

యువరాజు వెలిగిన ముఖంతో వెనక్కి తిరిగాడు.

"మీ పేరు...." అడిగింది.

"అమ్మో! నేను చెప్పను...." అన్నాడు భయ పడుతూ.

"ఏం ఎందుకూ?"

"మీరు ప్రిన్సిపాల్‌కు రిపోర్టు చేస్తే...."

రమణి నవ్వింది.

"ఆల్ రైట్, నీ పేరు చెప్పొద్దు...." అని ఆగి—

"నేనంటే నీ కిష్టమేనా!"

"ఔను. ఇష్టమే!" అన్నాడు మెరిసే కళ్ళతో.

"నేను నీకు కావాలా....?" అడిగింది మత్తుగా చూస్తూ.

అతనికేం చెప్పాలో అర్థంకాక వూరుకున్నాడు.

"ఊఁ చెప్పు!" రెట్టించింది.

"ఆఁ కావాలి!"

"అలా అయితే రెండొందల రూపాయలు, ఓ విస్కీ బాటిల్ తీసుకొని—మీనాక్షీ హోటల్లో, ఓ రూం బుక్ చెయ్యి—రాత్రికి వస్తాను!" అన్నది.

యువరాజు షాక్ తిన్నాడు.

మాట్లాడుతోంది రమణియా లేక ఇంకెవరైనానా?

తన కలల దేవత ఓ పచ్చి ప్రాస్టిట్యూట్‌లా అలా మాట్లాడుతోందేమిటి?

ఆమెకు డబ్బు అవసరం వుండి, అలా అడుగుతుం దేమో! తనకు డబ్బు కావాలని సూటిగా అడగొచ్చుగా! సానిదానిలా లాడ్జింగ్ బుక్ చెయ్యి అనడం దేనికో!

యువరాజుకు యేమీ అర్థంకాలేదు.

"ఏమిటి నిశ్శబ్దంగా ఉండిపోయావు?" మళ్ళీ అడిగింది.

"మీకు డబ్బు అవసరం ఉన్నట్లుంది. ఎంత కావాలో

చెప్పితే—సర్దుతాను, అంతే కానీ—లాడ్జింగ్ ఎందుకూ!" బాధగా అన్నాడు.

"నువ్వు డబ్బు సర్దితే—నేను నీ ఋణాన పడి పోతాను. నీ ఋణం తీర్చుకోడానికే లాడ్జింగుకు రమ్మంటున్నాను!" తాపీగా అంది.

యువరాజుకు యేం మాట్లాడాలో అసలు యెలా మాట్లాడాలో అర్థం కాలేదు.

తను ఎన్నో సినిమాలు చూశాడు.

ఎన్నో నవల్సు చదివాడు. కానీ—ఎక్కడ ఇటువంటి సన్నివేశం తగిలినట్లు లేదు. లేకపోతే—ఆయా సన్నివేశాల్లో హీరోలు వాడే డైలాగులు తనూ వాడేవాడు. ప్చ్! దురదృష్టం అనుకున్నాడు.

ఎటూ తేల్చుకోలేక యింకా ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"ఊఁ మీ నిర్ణయ మేమిటో త్వరగా చెప్పండి!" అన్నది.

"ఆల్ రైట్, మీరు చెప్పినట్లే చేస్తాను. రాత్రి ఏడు గంటలకు మళ్ళీ యిక్కడికి వొస్తాను!" అంటూ యువరాజు ఆమె గదిలో నుంచి బయటపడ్డాడు.

రమణి దగ్గర ఆ మాటన్నాడే గానీ—యువరాజు దగ్గర రెండు వందల రూపాయలు మాత్రమే ఉన్నాయి.

మరో రెండు వందలు కావాలి.

లాడ్జి రెంటు ప్లస్ విస్కీ బాటిల్ కొరకు వూరంతా తిరిగి ఫ్రెండ్స్ దగ్గర అప్పులు చేసి—రెండు వందలు సంపాదించగలిగాడు.

సాయంత్రం ఏడు గంటలు—

యువరాజు రమణి గదికి వెళ్ళాడు.

రమణి ఆకాశం రంగు చీర, ఆ దేరంగు బ్లౌజు ధరించి ట్రిమ్ముగా తయారై పడకకుర్చీలో జారగిలబడి యేదో వారపత్రిక చదువుతోంది.

యువరాజును చూసి — "రండి, కూర్చోండి!" అంటూ కుర్చీ చూపెట్టింది.

యువరాజు బ్యాగు ప్రక్కన పెట్టి కూర్చున్నాడు.

రెండు నిముషాల తర్వాత—

"తయారై పోయారా?" అని అడిగింది.

"ఊఁ అంతా రెడీ!" అన్నాడు యువరాజు.

"అయితే పదండి!" అంటూ లేచింది.

ఇద్దరూ బయటికి నడిచారు.

పూర్తిగా చీకటి పడిపోయింది.

"రిక్షాను పిలవండి!" అన్నది.

యువరాజు పిలిచాడు.

బేరమాడకుండా రిక్షాలో కూర్చున్నారిద్దరూ.

రిక్షా కదిలింది.

"రమణిగారూ! చీర కట్టుకున్నా రెందుకండీ?" అడిగాడు యేదో ఒకటి మాట్లాడాలని.

"చీర కడితే నీకు కష్టమా?"

"అబ్బే, అదేం లేదు. ఊరికే అడిగాను!"

రమణి నవ్వింది.

"నేను చీర కట్టడానికి ఒక కారణముంది. ఊహించండి, చూద్దాం! మీరు కరెక్టుగా వూహిస్తే వంద రూపాయలిస్తాను" అన్నది.

వంద రూపాయల కోరకు కాకపోయినా — ప్రిస్టేజి యస్ గా తీసుకొని—ఆలోచించడం మొదలు పెట్టాడు.

అతని మెదడులో యేదో ఆలోచన వెలిగింది.

"ఆఁ మీరు చీరకడితే_ఇంకా అందంగా వుంటారు. అందుకే కట్టారు. యామ్ ఐ కరెక్టు" అన్నాడతను పజిల్ సాల్వ్ చేసినవాడిలా మొహం పెట్టి.

"ఊహుఁ కాదు" అన్నది.

"కాదా? ఇంకేమై వుంటుందబ్బా!" అతను ఆ పైన వూహించలేక పోయాడు.

"సరే, నేనే చెప్తాను లెండి. నేను లంగా ఓణీమీద హోటల్ కొస్తే_హోటల్ అతను అనుమానించి గది ఇవ్వడు. అక్కడ నన్ను మీ భార్యగా పరిచయం చేయండి! ఎందుకైనా మంచిదని ఓ తాళిబొట్టు కూడా మెళ్ళో వేసుకొచ్చాను" అంటూ బయటికి తీసి చూపింది.

యువరాజు ఆశ్చర్యపోయాడు.

"అబ్బ! మీ రెంత తెలివిగలవారండి! రాబోయే అపాయాలను చక్కగా ఊహించారు" అంటూ మెచ్చుకున్నాడు.

రిక్షా యస్. బి. హెచ్. ఎదురుగా వున్న మీనాక్షి లాడ్జింగ్ ముందు ఆగింది.

ఇద్దరూ రిక్షా దిగారు.

"ఓ గోల్డుఫ్లాక్ సిగిరెట్ పాకెట్ పట్రండి!" అంది.

"అబ్బె, నేను త్రాగనండి!" అన్నాడతను సిగ్గు పడుతూ.

"మీ కోసం కాదులెండి, నా క్కావాలి!"

"అలాగే" అంటూ ప్రక్కన వున్న పాన్ షాపువైపు నడిచాడు.

"ఇదేం ఆడదిరా బాబు! విస్కీ త్రాగుతానంటోంది,

సిగరెట్లు త్రాగుతా నంటోంది........ఇంకేం చేయ బోతోందో....” అనుకున్నాడు.

సిగరెట్లు కొనుక్కొని వాళ్ళు హోటల్ కౌంటర్ వైపు నడిచారు.

హోటల్ అతను వాళ్ళను అనుమానించలేదు.

రజని, రవీందర్ అని తప్పుడు పేర్లు రాయించారు విజిటర్స్ అరైవల్ రిజిష్టర్లో.

డబుల్ రూం అద్దె నలభై రూపాయలు చెల్లించాడు.

రూం నెంబరు 45 తాళంచేతులు యిచ్చాడు రిసెప్షనిస్టు.

గదిలో దూరారు ఇద్దరూ.

వెళ్ళూనే కాలింగ్ బజర్ నొక్కింది రమణి.

నిముషం తర్వాత వెయిటర్ వచ్చాడు.

“రెండు గాజు గ్లాసులు, జగ్‌లో కాసిన్ని నీళ్ళు పట్రా!” అంది.

“గ్లాసులు దేనికీ?” అన్నాడు యువరాజు అర్థంకాక.

“విస్కీ ఎట్లా త్రాగుతారు?”

“ఓహో, విస్కీ త్రాగడానికా?” అంటూ బ్యాగు నుంచి ఓల్డు టవరిన్ విస్కీ ఫుల్ బాటిల్ తీశాడు.

ఇంతలో వెయిటర్ రెండు గ్లాసుల మంచినీళ్ళు తీసుకొచ్చాడు.

“చూడు బాబు, నీ పేరేంటి!” అడిగింది రమణి.

“యాదగిరి!” అన్నాడు వాడు.

“చూడు యాదగిరి, మీ హోటల్ ప్రక్కన ఓ దుకాణం ఉంది. అందులో వేయించిన జీడిపప్పు పాకెట్లు

అమ్మతారు. వెళ్ళి ఓ నాలుగు పాకెట్లు పట్రా!" అని ఓ ఇరవై రూపాయల నోటు ఇచ్చింది.

వెయిటర్ డబ్బులు తీసుకొని వెళ్ళిపోయాడు.

విస్కీ బాటిల్ ఓపన్ చేసి—రెండు గ్లాసుల్లో సర్దేసింది.

"నేను త్రాగనండి! మొత్తం మీరే త్రాగెయ్యండి!" అన్నాడు యువరాజు ఇబ్బందిగా.

"అదేం కుదరదు! మీరు త్రాగాల్సిందే! ఊఁ తీసుకోండి!" అని అతని చేతికందించి "ఛీర్స్!" అన్నది.

యాదగిరి జీడిపప్పు తెచ్చిచ్చాడు.

జీడిపప్పు నంజుకుంటూ యిద్దరూ కలిసి ఫుల్ బాటిల్ పూర్తిచేశారు.

2

ఉదయం పదకొండు గంటలు.

రూం నెంబరు 45 గది తలుపులు ఇంకా తెరుచుకోలేదు.

హోటల్ వాళ్ళకు అనుమాన మొచ్చి తలుపు తట్టి పిలిచారు.

లోపల్నించి బోల్టు పెట్టిలేదేమో తలుపులు తెరుచుకున్నాయి.

రమణి బోర్లా పడుకొని ఉంది.

హోటల్ మేనేజర్‌కు అనుమాన మొచ్చి తట్టి చూశాడు.

శరీరం చల్లగా తగిలింది.

అటువైపు త్రిప్పి—ముక్కు దగ్గర వేలు పెట్టి చూశాడు.

శ్వాస ఆడటంలేదు.

"మైగాడ్! ఈవిడ చనిపోయిందా?" గదిలో నిల్చున్నవారంతా షాక్ తిన్నారు.

ఆమెతో పాటు వచ్చిన యువకుడి జాడ జాడ లేదు.

హోటల్ మేనేజర్ ఔను పోలీసులకు ఫోన్ చేశాడు.

అయిదు నిముషాల్లో యస్.ఐ. జనార్ధన్ హెడ్ కానిస్టేబుల్, నలుగురు కానిస్టేబుల్స్ వచ్చారు.

పోలీసులు శవపంచనామా జరిపి—శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ కు తరలించారు.

మధ్యాహ్నం రెండు గంటలు.

సబ్ ఇన్ స్పెక్టర్ రిసెప్షనిస్టు స్టేటుమెంటు రికార్డు చేయడానికొచ్చాడు.

"మీ పేరు?"

"రంగారావు!" చెప్పాడు రిసెప్షనిస్టు.

"వీళ్ళు హోటల్ గదిని ఎప్పుడు బుక్ చేశారు? వెంట యెవరున్నారు — మీకు తెలిసిన వివరాలు చెప్పండి!"

"నిన్న సాయంత్రం ఏడున్నర గంటలప్పుడు చనిపోయిన అమ్మాయితో పాటు మరో యువకుడు వచ్చాడు. వాళ్ళిద్దరూ భార్యా భర్తలు. పేర్లు రజనీ రవీందర్. భువనగిరి నుండి వచ్చామని చెప్పారు."

"అతను ఎలా వుంటాడో చెప్పగలరా!"

"ఎర్రగా ఉంటాడు. ఉంగరాల జుత్తు!"

"వయస్సు ఎంత ఉంటుంది?"

"దాదాపు యిరవై సంవత్సరాలకు పైగానే ఉంటాయి!"

"వృత్తి యేదైనా రాశారా?"

"బిజినెస్ అని రాసాడు కానీ—అతని వాలకం స్టూడెంటులా వుంది!"

"ఐసీ!" వివరాలన్నీ రాసుకొని బయటపడ్డాడు.

స్టూడెంటు అయితే—బహుశా అతనికి పెళ్ళి అయి ఉండదు. అమ్మాయి యేదైనా బ్రోతల్ కంపెనీకి సంబంధించినదా?

ఆ దేరోజు స్థానికంగా వెలువడే ఈవినింగ్ ఎడిషన్‌లో హోటల్‌లో చనిపోయిన అమ్మాయి ఫోటోతో సహా సంచలన వార్త ప్రచురించారు.

పత్రికలు హాటు హాటుగా అమ్ముడు పోయాయి.

ఆ దేరోజు సాయంత్రం రమణి తల్లిదండ్రులు పోలీసు స్టేషన్ కొచ్చారు. వాళ్ళు ప్రక్కనే ఉన్న విలేజీలో వ్యవసాయం చేసుకుంటూ వుంటారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ కేసు డైరీ రాసుకుంటూ కూర్చున్నాడు.

కానిస్టేబుల్ ఒకతను వచ్చి—"నిన్న జరిగిన సస్పీషియస్ డెత్‌కు సంబంధించిన వాళ్ళు వచ్చారు సార్!" అన్నాడు.

"అలాగా! పంపించు!"

రెండు నిముషాల తర్వాత వాళ్ళు వచ్చారు.

"నమస్కారమయ్యా!" అన్నారిద్దరూ చేతులు జోడించి.

వాళ్ళను చూస్తూనే వ్యవసాయ కుటుంబానికి చెందిన వారని చెప్పవచ్చు. వారి వేష భాషలు ఆ విధంగా వున్నాయి.

శోకతప్త హృదయాలతో వాళ్ళ గొంతులు మూగ

పోయాయి.

"మీ పేరేమిటి?" అడిగాడు యస్.ఐ.

"నా పేరు రామిరెడ్డి, నా భార్య పేరు శాంతమ్మ!" చెప్పాడు అతను.

"ఏం చేస్తుంటారు?"

"వ్యవసాయం!"

"చనిపోయిన రమణి మీ కేమౌతుంది?"

"కూతురు."

"ఆమెకు ఈ వూళ్ళో యేం పని?"

"కాలేజీ చదువులకు ఈ వూరు పంపించాను."

"కాలేజీలో ఏం చదివేది?"

"తెలవదయ్యగారు, కానీ— పెద్ద కాలేజీలో మాత్రం చదువుతుందని తెలుసు!"

"రవీందర్ అనే కుర్రాడు మీకు తెలుసా? అతనే మీ కూతురితో లాడ్జింగ్ లో గడిపాడు."

"తెలవదయ్యా!"

"ఏమీ అనుకోకండి. మీ కూతురు చెడు తిరుగుళ్ళు తిరుగుతూ ఉందేదనే విషయం మీకు తెలుసా?"

అతను ఓ క్షణం మౌనం వహించి—

"ఔను! కొందరు నా భార్యతో చెప్పారట! కానీ, మేము నమ్మలేదయ్యా! నా కూతురు చెడు తిరుగుళ్ళకు కారణం కాలేజీలోనే చదువుతున్న మా వూరి అమ్మాయిలు ప్రవీణ, రవీణలని ఈ రోజే తెలిసింది."

సబ్ ఇన్ స్పెక్టర్ జనార్దన్ ఆశ్చర్యపోయాడు.

వాళ్ళ పేర్లు నోట్ చేసుకొని—

"వాళ్ళు ఎక్కడ ఉంటారు?"

"ఈ ముగ్గురూ కలిసి—ఒక గదిలో అద్దెకు ఉండే

వాళ్ళు. అదే మా అమ్మాయి చేసిన పొరపాటు. వాళ్ళు త్రాగుడు, వ్యభిచారంలో ఆరితేరి మా అమ్మాయికికూడా ఆ పాడు అలవాట్లు నేర్పించారు. వీళ్ళంతా శివాజీ నగర్‌లో ఒక మూడు గదుల యిల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు.

యస్.ఐ. వాళ్ళు చెప్పిన వివరాలన్నీ రాసుకోవ డంలో మునిగిపోయాడు.

3

రవీందర్ అని మారు పేరు పెట్టుకున్న యువరాజును తెలికగానే అరెస్టు చేశారు పోలీసులు.

అతను డిగ్రీకాలేజీలో స్టూడెంటని—రమణి చనిపోవ డంతో భయపడి స్వంత వూరికి వెళ్ళిపోయాడు. పోలీ సులు అతన్ని ఆ వూళ్ళోనే అరెస్టు చేశారు.

పోలీసుస్టేషన్.

యువరాజును థర్డ్ డిగ్రీ మెథడ్స్ ద్వారా నిజం కక్కించడానికి భాగంలో పోలీసులు అతన్ని నగ్నంగా చేసి బాదిస్తున్నారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ వచ్చి—"ఇప్పటికయినా నిజం చెప్తావా? లేక ...."

"ఒద్దొద్దు! నిజం చెప్తాను" అన్నాడు భయంతో వణికిపోతూ.

"ఊఁ చెప్పు!"

"నేను రమణిని ప్రేమించాను. పెళ్ళి చేసుకుందామను కున్నాను. కానీ-ఆవిడ అందుకు ఒప్పుకోలేదు. రెండొం దలు రూపాయలు, విస్కీ బాటిల్ తీసుకొని—మీనాక్షి లాడ్జింగ్‌లో రూం బుక్ చేయమన్నది. అలాగే చేశాను. ఆ రాత్రి యిద్దరం బాగా త్రాగాము. నేను బాగా

త్రాగడంవలన ఏమీ చేయలేకపోయాను. తర్వాత నిద్ర పోయాను. తెల్లవారుఝామున మెలుకువ వస్తే—లేచి చూశాను. ఎంత తట్టినా రమణి నిద్ర లేవలేదు. తర్వాత ఆమె చనిపోయిందని తెలుసుకున్నాను. భయం వేసింది. అక్కడుంటే ప్రమాదమని హోటల్ నుంచి బయటపడి మా వూరికి వెళ్ళిపోయాను" అన్నాడు.

"ఒరేయ్, వినేవాడు వెర్రి లంజకొడుకైతే—ఎన్ని హరికథలయినా చెప్పేటట్టున్నావు. హరికథ వినిపిస్తావా! నిజం చెప్పు వేధవముండా!" అంటూ మళ్ళీ బాదడం మొదలు పెట్టాడు.

యువరాజును యెంత హింసించినా—అసలు రమణి మరణం యెలా సంభవించిందో ససేమిరా తనకు తెలియదు పొమ్మంటున్నాడు.

అతని వాదనకు లేబొరేటరీ గా పోస్టుమార్టం రిపోర్టు అలాగే వచ్చింది. గొంతు నులిమి గానీ—విషం వల్ల గానీ మరణం సంభవించలేదు. ఇది కేవలం సహజ మరణం అన్నారు డాక్టర్లు.

కేసు అంతటితో వదిలేయకుండా—రమణి రూం మేట్లు రవీణ, ప్రవీణల కొరకు గాలించి—వాళ్ళను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి—ఇంట్రాగేషన్ మొదలు పెట్టారు.

"మీ పేరు?" అడిగాడు యస్.ఐ.

"నా పేరు రవీణ!"

"నా పేరు ప్రవీణ!"

"మీరిద్దరూ అక్కాచెల్లెళ్ళా!"

"అవునండి."

"స్టూడెంట్స్ అయివుండి, వ్యభిచారం చెయ్యడం

సిగ్గుగా లేదూ?"

ఇద్దరూ తలలు వొంచుకున్నారు.

"కారణం చెప్పాలి నాకు!" రెట్టించాడు.

రవీణ ధైర్యం తెచ్చుకొని—"చూడండి యస్.ఐ. గారు! మేమిద్దరం ఒళ్ళు బలిసి వ్యభిచారం చేయడం లేదు. మాది పేద కులం. కానీ—మేము చాలా పేద వాళ్ళం. మా కులాన్ని చూసి ప్రభుత్వం మాకు ఫీజులు తగ్గించడం గానీ, హాస్టళ్లలో సీట్లు ఇవ్వడంగానీ చేయదు. కానీ—మా యిద్దరికీ చదువుకొని—ఏదో ఒక ఉద్యోగంలో చేరి—కుటుంబాన్ని పోషించాలనే పెద్ద ఆశ ఉంది.

ఆ ఆశయంలో యెంతవరకు కృతకృత్యుల మౌతామో మాకే తెలియదు. కానీ, ఇప్పుడు గ్రాడ్యుయేషన్ పూర్తికావాలంటే—మేము ఓ మూడు సంవత్సరాలపాటు మమ్మల్ని మేము పోషించుకుంటూ, ఇంటి అద్దె చెల్లించుకుంటూ ఫీజు పుస్తకాలు కొనుక్కోగలగాలి. ఇవన్నీ కావాలంటే—ఉత్త పుణ్యానికి ఏ మహానుభావుడూ సహాయపడడానికి ముందుకు రాడు.

మొదటిసారిగా టరమ్ ఫీజు డబ్బుకోసం—ఒక ప్రముఖ వ్యాపారస్థుడి కొడుకుతో వ్యభిచారం మొదలు పెట్టాను. అదలా కొనసాగింది. నా తర్వాత నా చెల్లెలు ప్రవీణ కూడా యిదే రంగంలో దిగింది. స్నేహదోషం వల్ల మాతో పాటు ఒకే గదిలో ఉంటున్న రమణి కూడా పేదరికంవల్ల ఇదే వ్యాపారంలో దిగింది!"

"రమణి హత్య వెనుక ఎవరిదయినా హస్తం తప్పక ఉండొచ్చని నా అనుమానం. దీనికి సంబంధించి మీ

లేదైనా క్లూ ఇవ్వగలరా?" అడిగాడు యస్.ఐ.

వాళ్ళిద్దరూ ఆలోచనల్లో మునిగిపోయారు. కానీ వాళ్ళు పనికివచ్చే క్లూలు యేమీ యివ్వలేకపోయారు.

4

రమణి మరణం తర్వాత బాగా బాధపడ్డవాళ్ళలో మహేందర్, నరేందర్ ముఖ్యులు.

రమణి చనిపోయిన విషాదాన్ని తట్టుకోలేక వాళ్ళిద్దరూ ఆ రాత్రి తాగుతూ కూర్చున్నారు. తాగుతూ ఉండే—వాళ్ళ సంభాషణలో ఎన్నో విషయాలు దొర్లిపోతూ ఉన్నాయి.

స్త్రీ అనుభవం యెలా వుంటుందో తెలుసుకున్నది వాళ్ళు రమణిదగ్గరనే! ఆమె వీళ్ళిద్దరికీ జాయింట్ ప్రియురాలు.

ఒకరోజు మహేందర్ గదికి—

మరొకరోజు నరేందర్ గదికి ఆమె వెళ్ళేది.

వాళ్ళకు అమర సౌఖ్యాలను పంచి యిచ్చి—వాళ్ళకు తోచింది ఇస్తే-వెంట తెచ్చుకునేది.

అటువంటి ప్రియనేస్తం తమను విడిచి వెళ్ళిపోయినందుకు వాళ్ళకు బాధగా వుంది.

పీటర్ స్కాట్ విస్కీ క్రమంగా వాళ్ళ గొంతులో దిగుతోంది.

గొంతులో నుంచి కడుపులోకి వెళ్ళిన అల్కహాల్ తన ప్రభావాన్ని చూపెడుతోంది.

మహేందర్ గొంతు సవరించుకొని—

"గురూ! రమణిది సహజ మరణమే నంటావా?"

"సహజ మరణమేనని డాక్టరు ధృవపరిచాడు!"

"సహజంగా మరణించే వయస్సు కాదు ఆమెది.

ఏదో ఫౌల్ ప్లే వుందని నా కనిపిస్తోంది. మనం ముగ్గురం కలిసి—పోలీసు ఆఫీసరు కూతురు హిమబిందును గత సంవత్సరం ఇదే నెలలో హత్య చేశాం గుర్తుందా? వాళ్ళ తాలూకు యెవరైన మనమీద పగబట్టలేదు కదా?" అన్నాడు భయంగా.

వాళ్ళకు చటుక్కున గత సంవత్సరం జరిగిన సంఘటన గుర్తొచ్చింది.

ఆ రోజు—

తనతో పాటు డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న మహిజ ముఖ్యమైన స్నేహితులను తన పుట్టినరోజు పండుగకు ఆహ్వానించింది.

మహేందర్ వాళ్ళకు అంబాసిడర్ కారుంది. తండ్రి రాజారావును బ్రతిమిలాడి కారు కావాలని అన్నాడు. రాజారావుగారికి హైదర్ రీగ్రూపింగ్ ఫ్యాక్టరీవుంది. ఆయన ఆ ఫ్యాక్టరీ మీద లక్షలు సంపాదించాడు. ఒక్క గానొక్క కొడుకు మహేందర్ విచ్చలవిడిగా ఖర్చు పెడతాడు. అయినా ఆయన అంతగా పట్టించుకోడు. కొడుకు అడగ్గానే కారు ఇచ్చాడు.

కారులో రమణి నరేందర్‌లతో పాటు మహిజ పుట్టినరోజు ఫంక్షన్‌కు హాజరవ్వడానికి బయలుదేరాడు మహేందర్.

దారిలో వారికి, బస్సు కొరకు ఎదురుచూస్తూ హిమబిందు కనిపించింది.

హిమబిందును చూసి మహేందర్ కారు ఆపి—

"ఎక్కడికి కెళుతున్నారు?" అని అడిగాడు.

"మహిజ ఇంటికే!" అన్నది.

"మేమూ అక్కడికే బయలుదేరాము. రండి, కారులో

వెళ్దాం!" అంటూ ఆహ్వానించాడు.

"అబ్బే, వద్దండి. మీరు వెళ్ళండి, నేను బస్సులో వచ్చేస్తాను!" అన్నది.

"ఆర్.టి.సి. బస్సులను నమ్ముకుంటే—అయినట్లే. కారు వుందిగా—రావే వెళ్దాము!" అంటూ కారులో నే కూర్చొని వున్న రమణి పిలిచింది.

కారులో రమణి కూడా వుండటంతో హిమబిందు వాళ్ళతో రావడానికి ఒప్పుకుంది.

కారు బయలు దేరింది.

ఓ పావు గంట తర్వాత కారు గమ్యాన్ని చేరుకుంది.

అప్పటికే ఫంక్షన్‌కు చాలామంది వచ్చినట్టున్నారు. ఎన్నో కార్లు, స్కూటర్లు యింటిముందు ఓ ప్రక్కగా పార్కు చేసి వున్నాయి.

ఫంక్షన్‌లో అంతా నవయవ్వనంతో అలరారే పడుచు పిల్లలే ఎక్కువగా వున్నారు. అక్కడక్కడ కొంతమంది యువకులు కూడా ఉన్నారు.

మహిజవాళ్ళ తల్లిదండ్రులు వచ్చాక—"హేపీ బర్త్ డే టూ యూ!" అంటూ బర్త్ డే కోరస్ సాంగ్ పాడి, కేక్ కోసి—మహిజకు తినిపించి—వాళ్ళు లోనికి వెళ్ళిపోయారు.

వాళ్ళు వెళ్ళిపోయిన తర్వాత—పార్టీలో డిస్కో డ్యాన్సులు, రాక్ లు షేక్ లు మొదలయ్యాయి.

అబ్బాయిలు, అమ్మాయిలను తాకడం డ్యాన్స్‌లు ఇచ్చుకోవడం, గిల్లుకోవడం, కొంతమంది ముద్దులు పెట్టుకోవడం ఇలా—నానా హంగామా చేయడం మొదలు పెట్టారు.

పార్టీలో పాటలు పాడడానికి పెద్దవాళ్ళెవ్వరూ లేక పోవడం ఆ వైపరీత్యానికి ఓ కారణం.

బఫే సిస్టమ్‌లో భోజనాలు కూడా వడ్డించబడ్డాయి. త్రాగేవాళ్ళకు డ్రింక్‌లు కూడా సప్లయి చేయబడు తున్నాయి.

ఇక్కడి వ్యవహారమంతా—హిమబిందుకు యేమాత్రం నచ్చడంలేదు. ఆమె త్వరగా అక్కడ నుండి వెళ్ళిపోవ వానికి నిశ్చయించుకుంది.

మహిజ దగ్గరికి వెళ్ళి—

"మహిజా! నా కొంచెం వేరే అర్జంటు పని ఉంది—యేమనుకోకు! నే వెళ్ళిపోతాను!" అన్నది.

"అరే! అప్పుడే వెళ్ళిపోతావా? భోంచేశావా? లేదా?"

"ఓ! భోజనం ఎప్పుడో అయిపోయింది!"

"అలా అయితే వెళ్ళిరా మరి!"

వెళ్ళిపోవడానికి సిద్ధమై—రమణికూడా వస్తున్నట్టు చెప్పింది. తామూ వస్తున్నాము అంటూ రమణి హిమ బిందును ఆపేసింది.

పార్టీలో రమణి ప్రవర్తన అస్సలు నచ్చలేదు హిమ బిందుకు.

ఆమె మగవాళ్ళతో రాసుకుంటూ పూసుకుంటూ తిర గడం, కొంతమంది యువకులు ఆమెను దగ్గరకు లాక్కొని ముద్దు పెట్టుకోవడం కూడా ఆమె గమ నించింది.

"రమణీ! నీ ప్రవర్తన నాకు బొత్తిగా నచ్చలేదు. పెళ్ళికాని పడుచుపిల్ల, మొగవాళ్ళతో-ఇలా గేనా విచ్చల విడిగా ప్రవర్తించడం? నిన్ను చూసి వేరే అమ్మాయిలు

పాడై పోతారు. నీ ప్రవర్తన మార్చుకో. లేకపోతే—నీతో స్నేహం మానేస్తాను...." అంటూ ఖరాఖండిగా చెప్పేసింది.

రమణి ఆ మాటలకు బాగా దెబ్బతిన్నది.

ఆమె నోట్లోంచి సమాధానమేమీ రాలేదు.

తల దించుకొని — యేదో ఆలోచిస్తూ — మౌనంగా ఉండిపోయింది.

కొద్ది సేపటి తర్వాత కారు బయలు దేరింది.

రమణి బలవంతంవల్ల హిమబిందు మళ్ళీ కారులో కూర్చోనక తప్పలేదు.

మహేందర్ కారు నడుపుతున్నాడు.

కారు వెనకాల నరేందర్ అతని ప్రక్కన రమణి, రమణి ప్రక్కన హిమబిందు కూర్చున్నారు.

కారు అసలు దారి వదిలేసి మరో దారిలో వెళుతూ ఉండడం గమనించిన హిమబిందు—"మిస్టర్ మహేందర్! కారును ఎక్కడికి తీసుకెళుతున్నారు? ఇక్కడ ఆపెయ్. నేను వెళ్ళిపోగలను" అన్నది గాబరాగా.

ఆమె మాటలను కారులో యెవ్వరూ పట్టించుకోలేదు.

కారు వెళ్ళిపోతూనే వుంది వేగంగా.

కారులోని మిత్రుల ప్రవర్తన ఆమెకు అనుమానంగా తోచింది.

హిమబిందు అరవడం మొదలుపెట్టింది.

ఆమె అరుపులు విని దారిన పోయేవాళ్ళు కారువైపు విచిత్రంగా చూడటం మొదలుపెట్టారు.

వెంటనే హిమబిందును రెక్కలు విరిచి కట్టేసి—నోట్లో కర్చీఫ్ కుక్కారు.

హిమబిందు మూలుగుతోంది.

కారు వేగంగా ప్రయాణిస్తోంది.

పావుగంట ప్రయాణం తర్వాత కారు ఒక బిల్డింగ్ ముందు ఆగింది.

అది ఒక ప్రయివేటు గెస్టుహౌసు.

హిమబిందును ముగ్గురూ కలిసి అమాంతం ఎత్తుకొని గెస్టుహౌసు లోపలి గదిలోకి తీసుకెళ్ళారు.

తలుపులు వేసేశారు.

కట్లు వూడదీసి, నోట్లో కుక్కిన కర్చీఫ్‌ను తీసివేశారు.

"రమణీ! ఏమిటీ అన్యాయం? నన్ను ఇక్కడికి కెందుకు తీసుకొచ్చారు?" ఏడుపు, భయం ఆమె గొంతులో వినిపించాయి.

రమణి క్రూరంగా నవ్వింది.

ఆమెతో పాటు మహేందర్, నరేందర్‌లు గొంతు కలిపారు.

హిమబిందు వాళ్ళవైపు అయోమయంగా చూసింది.

"నన్ను యెందుకు యిక్కడికి తీసుకొచ్చారంటే— అలా పిచ్చివాళ్ళలాగా నవ్వుతారెందుకూ?"

"నీ మదము అణచడానికి తీసుకొచ్చాము. బాయిస్! మీకు దమ్ముంటే—దీని కండకావరం అణచండి! జీవితాంతం గుర్తుండేటట్లు దీనికొక గుణపాఠం నేర్పండి! నాకే నీతులు బోధిస్తుందా యిది!" అంటూ క్రూరంగా నవ్వి—హిమబిందు కట్టుకున్న పంజాబీ డ్రస్‌ను చింపేసింది కసిగా రమణి.

"రమణీ నువ్వుండు! ఆ కార్యక్రమ మేదో మేము చూసుకుంటాం!" అంటూ వాళ్ళిద్దరూ రాక్షసుల్లా మీద

పడి ఆమెను వివస్త్రను చేసేశారు.

హిమబిందు చేస్తున్న అరుపులు ఆ నిర్మానుష్య గెస్టు హౌస్‌లో అరణ్యరోదనే అయింది.

ఆమె లెక్కలేనన్నిసార్లు మానభంగం చేయబడింది. ఆమె శరీరాన్ని కొరికి అమానుషంగా గాయాలు చేశారు.

వాళ్ళిద్దరూ హిమబిందుపై అమానుషంగా అత్యాచారం చేస్తుంటే—రమణి అదొక వినోదంగా చూస్తూ కూర్చుంది.

హిమబిందు విపరీతమైన బాధను తాళలేక స్పృహ కోల్పోయింది.

"వీళ్ళ నాన్న పోలీసాఫీసరు! దీన్ని ఇలాగే వొది లేస్తే—మనం జైలుపాలు అవుతాము!" అంది రమణి.

"అయితే యేం చేద్దామంటావు?" ఇద్దరూ అన్నారు ఏక కంఠంతో.

"ఏమీలేదు! శాల్తీ లేపేసి—డిక్కీలో వేసేసుకోవాలి. ఊరు బయట పెద్ద చెరువు వుంది. దాన్నిండా నీళ్లున్నాయి. దీని మెడకొక బండరాయి కట్టి, చెరువులో వేసేస్తే—పీడా విరగడై పోతుంది" అన్నది.

"ఎలాగు శాల్తీ లేపేస్తున్నాం కాబట్టి మరి కాస్సేపు అనందిస్తే తప్పేంటి?" అన్నాడు నరేందర్.

"మీ యిష్టమొచ్చినంత సేపు ఎంజాయ్ చెయ్యండి! ఈ వ్యవహారంలో అది చచ్చినా అభ్యంతరం లేదు. పైగా ఇంకెంతో మేలు చేసిన వారౌతారు!" అన్నది.

రమణి ఆ మాట అనడంతో వాళ్ళు నిజంగా రాక్షసులే అయ్యారు.

ఆమె శరీరంతో యిష్టమొచ్చినంత సేపు క్రూరంగా

ఆడుకున్నారు.

దాదాపు రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో హిమబిందు ప్రాణాలు అనంత ఆకాశంలో లీన మయ్యాయి.

మహేందర్ గాబరా పడిపోతూ "హిమబిందు చని పోయింది. శవాన్ని యేం చేద్దాం?" అన్నాడు.

"చెప్పాగా వూరు బయట చెరువులో వేద్దామని, ఊఁ పదండి, శవాన్ని ఎత్తుకెళ్ళి కారు డిక్కీలో వేసే ద్దాం!" కర్తవ్యం బోధించింది రమణి.

నగ్నంగా వున్న హిమబిందు కోమలమైన శరీరంనిండా గాయాలే! ఆ గాయాల నుండి రక్తం స్రవించడం ఆగి పోయి—క్రమంగా రిగర్ మార్టిస్ ప్రారంభమైంది.

శవాన్ని పడకమీద వున్న బెడ్ షీట్ తో చుట్టి— ఎత్తుకెళ్ళి డిక్కీలో వేసేశారు.

ముగ్గురూ కారులో కూర్చున్నారు.

కారు బయలు దేరింది, మధ్యలో పోలీసులు కారాపితే—తాము జైలు చువ్వలు లెక్కపెట్టక తప్పదు. అని భయపడుతూనే—కారును శరవేగంగా నడుపుతున్నాడు మహేందర్.

పావుగంటలో కారు ఊరు బయట వున్న చెరువు సమీపాని కొచ్చింది.

శవానికి ఒక బండరాయి కట్టి—చెరువులో పడ వేశారు.

శవం నీళ్ళలో మునిగిపోయింది.

"హమ్మయ్య!" అని వూపిరి పీల్చుకొని కారులో తిరుగుముఖం పట్టారు.

హిమబిందు తండ్రి శివాజీరావు కూతురు కనిపించడం

లేదని పోలీసు రిపోర్టు ఇచ్చాడు.

రెండు రోజుల తర్వాత హిమబిందు శవం నీళ్ళలో నుంచి బయటికొచ్చి—పోలీసుల దృష్టికి వచ్చింది. బహుశా బండరాయి జారిపోయి వుంటుంది.

పోలీసు సబ్ ఇన్ స్పెక్టర్ పద్మాకర్ తన బలగంతో చెరువుకట్టను సందర్శించాడు. కొంతమంది కూలీల సహాయంతో నీళ్ళలో వున్న శవాన్ని ఒడ్డుకి తెచ్చారు.

సందేహంలేదు. అది హిమబిందు శవమేనని పోలీసులు గుర్తించారు. శవం పూర్తి నగ్నంగా వుంది.

ఆమె చనిపోయి కనీసం రెండురోజులు అయినా అయ్యుంటుందని పోలీసులు అంచనా వేశారు. అప్పటికే శవం కుళ్ళిపోతోంది. కొన్ని పళ్ళు రాలిపోయివున్నాయి. నిర్దాక్షిణ్యంగా ఆమెను కొట్టడం, రక్కడం, కొరకడం వలన కోమలమైన ఆమె శరీరానికి గాయాలైనట్లు పోలీసులు రాసుకున్నారు.

పోలీసులు శవపంచనామా జరిపి — పోస్టుమార్టం నిమిత్తం హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ కు పంపించారు.

కేసు రిజిష్టరు చేసి—ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టాడు సబ్ ఇన్ స్పెక్టర్.

ఇప్పటివరకూ తమ గురించి పోలీసుల కెలాంటి సమాచారం అందలేదు. హత్య పకడ్బందీగా జరిగినందుకు వాళ్ళకు సంతోషంగా వుంది.

పాత సబ్ ఇన్ స్పెక్టర్ పద్మాకర్ బదిలీ అయి వెళ్ళిపోయాడు. ఇప్పుడు క్రొత్తగా జనార్ధన్ వచ్చాడు. అతనికి బహుశా ఈ కేసు విషయం కూడా తెలియక పోవచ్చు.

కానీ—రమణి హత్య జరగడంతో తమకు భయాం

దోశనలు మొదలయ్యాయి.

అలా గతమంతా వాళ్ళ కళ్ళముందు మెదిలింది.

బాటిల్ చూస్తే మందు అయిపోయింది.

మరో బాటిల్ ఓపన్ చేశారు.

త్రాగుతున్నారు అన్నమాటే గానీ—వాళ్ళకు నిషా ఎక్కినట్లు అనిపించడంలేదు.

హత్య చేసినవాడి మానసిక స్థితి ఎంత భయంకరంగా వుంటుందో! అంతకన్నా చావు నయం.

మహేందర్ అదే అన్నాడు నరేందర్‌తో.

"ఛ! ఏం మాటల్రా అవి! తథాస్తు దేవతలంటారు, అలా అనకూడదు!" అన్నాడు — మందలిస్తున్నట్టు నరేందర్.

మందు ఎక్కువై పోయి—ఒళ్ళు తెలియకుండా అదే గదిలో వాళ్ళు ఆ సీసాల మధ్య అలాగే పడి నిద్ర పోయారు.

భళ్లున తెల్లవారింది.

నరేందర్ మెలకువ వస్తే లేచి కూర్చొని—కళ్ళు నులుముకున్నాడు.

ఉదయం ఎనిమిది గంటలు.

నిద్ర పోతున్న మహేందర్‌ను తట్టి లేపాడు నరేందర్.

ఉలుకూ లేదు, పలుకూ లేదు.

గట్టిగా తట్టాడు.

బోర్లాపడుకొని నిద్రపోతున్న మహేందర్ వెల్లకిలా పడ్డాడు.

నోట్లోంచి బారెడు నాలుక బయటికొచ్చి—యేదో భయంకర దృశ్యాన్ని చూసినవాడిలా — కనుగ్రుడ్లు

బయటికొచ్చి—భయంకరంగా చచ్చి పడివున్నాడు.

అతని ఆకారాన్ని చూసి—సరేందర్ కెవ్వున కేక వేసి—అంతలో నే తేరుకున్నాడు.

తను యిక్కడుంటే—ప్రమాదమని గ్రహించి—వెంటనే ఆ హోటల్ గదిలో నుంచి దొంగలా బయట పడ్డాడు.

మధ్యాహ్నం తర్వాత వెయిటర్ ద్వారా హోటల్ ప్రొప్రయిటరుకు విషయం తెలిసి—వెంటనే పోలీసులకు ఫోన్ చేశాడు.

పోలీసులు ఉరుకులు పరుగులమీద వచ్చారు.

"ఏమిటయ్యా ప్రొప్రయిటరు! నీ హోటల్లో ఈ మధ్య అన్నీ శవాలే బయటికొస్తున్నాయి! శవపూజ ఏదైనా చేస్తున్నావేంటి!" అంటూ జోకేశాడు ఔను యస్ ఐ.

"అంతా నా దురదృష్టం!" అంటూ నెత్తి నోరు బాదుకొన్నాడు హోటల్ యజమాని.

పోలీసులు శవపంచనామా జరిపి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటలుకు పంపించారు.

విజిటర్స్ అరైవల్ రిజిష్టర్లో మహేందర్ అనే వుంది.

విషయాన్ని వెంటనే మహేందర్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పారు.

ఒక్కగానొక్క కొడుకు మరణవార్త విని—వాళ్ళు హాస్పిటల్ కు పరుగెత్తారు.

5

రెండు రోజుల తర్వాత డాక్టర్లు పోస్టుమార్టం రిపోర్టు ఇచ్చారు.

మహేందర్‌ది హత్యకాదు. చాలా నేచురల్ డెత్ అని రిపోర్టు సారాంశం.

నరేందర్ ఆశ్చర్యానికి అంతులేదు. రమణిది నేచురల్ డెత్, మహేందర్‌దీ నేచురల్ డెత్ అని రిపోర్టులు వచ్చాయి. ఇదెలా సాధ్యం. రిపోర్టుల్లో తప్పు యేదైనా జరుగుతుందా? లేక నిజంగానే అవి నేచురల్ డెత్సా?

ఒకవేళ నేచురల్ డెత్స్ కాకపోతే—తన చావు కూడా ఖాయమన్నమాట.

తను మృత్యువు బారినుండి తప్పించుకోవాలి.

ఎలా?

అతను తన గదిలో కూర్చొని ఆలోచిస్తున్నాడు.

సిగరెట్లు ఖర్చు అయిపోతున్నాయి.

రాత్రి ఏడుగంటలు అయింది.

అతను ఆలోచనలో వుండగానే తలుపుతట్టిన శబ్దమైంది—

ఆలోచనల్లోంచి తేరుకొని వెళ్ళి తలుపు తీశాడు.

ఎదురుగా ప్రీతి!

ఆమె తన కాలేజీ మెట్.

మోరల్ వ్యాల్యూస్ అంటే లెక్కలేదు.

మగవాళ్ళతో విచ్చలవిడిగా తిరుగుతుంది.

ఆమెను చూడగానే నరేందర్ కళ్ళు ఆనందంతో మెరిశాయి.

"రండి....రండి...." అంటూ ఆహ్వానించాడు.

ఆమె లోనికి అడుగుపెట్టింది.

"కూర్చోండి!" అంటూ కుర్చీ చూపెట్టాడు.

ఆమె అక్కడే వున్న పడక కుర్చీలో అలసటగా వాలిపోయింది.

"ఏమిటీ ఇంత రాత్రప్పుడు వచ్చారు! ఏదైనా పనా?"

"ఊహుఁ పనేంలేదు. పూర్కే వచ్చాను."

"ఏమిటీ అలా డీలాగా వున్నారు. ఇంతకు భోం చేశారా లేదా?"

"భోజనం చెయ్యలేదు. మందు ఏమైనా వుందా?"

"మందా? లేదండి! కావాలా?"

"ఊఁ కాస్త మందుపడితే గానీ—హుషారు రాదు!"

ప్రీతి ఇలా స్టూడెంట్స్ గదులను సడన్‌గా విజిట్ చేసి - మందు కావాలి అంటుందని విన్నాడు. కానీ - తన గదికి ఇలా రావడం ఇదే మొదటిసారి.

"మీరు కూర్చోండి! ఇప్పుడే పట్టుకొస్తాను" అంటూ గబగబా బట్టలు వేసుకొన్నాడు.

జేబులో అయిదొందలున్నాయి. నిన్ననే యం.వో. వచ్చింది ఇంటినుంచి.

సమీపంలో వున్న ఒక వైన్ షాపునుండి త్రిబుల్ ఎక్స్ రమ్ ఫుల్ బాటిల్, ప్రక్క హోటల్‌నుండి చాలినంత చికెన్ ఫ్రై, భోజనం పార్సిల్ కట్టించుకొని రూముకు తిరిగొచ్చాడు.

అతనొచ్చేసరికి ప్రీతి సిగరెట్ తాగుతూ కూర్చుంది.

"మీరు సిగరెట్లు త్రాగరని విన్నాను."

"మీరు విన్నది నిజమే! ఇవేళ ఎందుకో త్రాగాలనిపించింది."

"ఇట్సాల్‌రైట్! లెట్ అజ్ హేవ్ డ్రింక్స్! రండి!" అంటూ ఆహ్వానించాడు.

గ్లాసులు, వాటర్, చికెన్, భోజనం టీపాయిమీద సర్ది కూచున్నాడు.

రమ్ రెండు గ్లాసుల్లో పోసి - "ఛీర్స్!" చెప్పుకొని త్రాగడం మొదలుపెట్టారు.

"మగవాళ్ళలా త్రాగుతున్నందుకు మీకు నామీద చులకన భావం ఏమైనా వుందా?"

"నో నో అలాంటిదేమీ లేదు. ఉమెన్స్ లిబ్ ను కోరుకునే వాళ్ళలో నేనూ ఒకడిని. రమణికి నాకూ వున్న ఫ్రెండ్ షిప్ బహుశా మీకు తెలుసునుకుంటాను. మేము చాలా ఫ్రీగా వుండేవాళ్ళం. ఆవిడ మీకులాగే త్రాగేది. కానీ - నాకెప్పుడూ ఆమెమీద చులకన భావంలేదు."

"ఆఁ తెలుసుకోండి! ఆఁ అన్నట్టు రమణి పోయిందటగా! పాపం చాలా చిన్న వయస్సులో పోయింది. అసలేం జరిగింది!"

"అదే నాకూ, అర్థం కావడంలేదు. యువరాజు అనే ఒక కుర్రాడు వున్నాడు. పాపం అతను చాలా అమాయకుడు. అతనికి రమణితో స్నేహం చేయాలనే బుద్ధి ఎందుకు పుట్టిందో అర్థంకాదు. అతనేదో చేశాడంటే - నేను నమ్మను. కానీ - నేచురల్ డెత్ అంటే మళ్ళీ నాకు అనుమానంగానే వుంది. ఇందులో మూడో వాడి హస్తం వుందని నా అనుమానం!"

"మూడోవాడా? వాడెవడు?"

"అదేకదా, అర్థంకాక చస్తోంది!"

"పోలీసులు ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు కదా, ఏమైనా క్లూలు లభించాయా?"

"వాళ్ళకేమీ అర్థంకావడంలేదు. నేచురల్ డెత్ అని గవర్నమెంట్ డాక్టర్ ఫోరెన్సిక్ ఎక్స్పర్ట్ సర్టిఫికెట్లు జారీచెయ్యగానే వాళ్ళు ఫైలు క్లోజ్ చేసేసి-మరింక చర్యను మానుకుంటున్నారు."

"పోనీ ఆ మూడోవాడి గురించి - మీరెందుకు కృషి చెయ్యరు!"

"నిజం చెప్పాలంటే - నాకూ ప్రాణభయం పట్టుకుంది!"

"ప్రాణభయమా? మీకెందుకు!"

"మేము ముగ్గురం మిత్రులం, నేచురల్ డెత్స్ అంటూ అరంకాని కారణాల వలన, ఇద్దరు పొయ్యారు. ఇక మిగిలిన వాడిని నేనే కదా! అందుకు భయం!"

"అయితే మీరూ పోతారన్నమాట!" నవ్వుతూ అంది.

"పోవాలని మీరు కోరుకొంటున్నారా!"

"లేదు! పోతారేమోనని బాధగా వుంది!" మళ్ళీ సీరియస్‌గా అంది.

"అంత తేలిగ్గా ఏమీ చావనులెండి! చాలా గట్టి పిండాన్నని మా నాయనమ్మ చెబుతూ వుండేది."

"పోనీయండి, విధవ టాపిక్! ఇంకేదైనా మాట్లాడండి!"

"ఏం మాట్లాడమంటారు!"

"సెక్స్ గురించి మాట్లాడండి!"

"సెక్స్ గురించి, మీకన్నా నాకేమీ బాగా తెలియదు. మీరే చెప్పాలి!"

"ఇది మరీ బావుంది. నాకేం తెలుసండి! మీబోటి రసికులు చెప్తుంటే విందామని ఉబలాట పడ్డాను. పైగా మీకు ఇంట్రస్టుగా వుంటుంది. వాతావరణంకూడా చల్లబడుతుంది అని అడిగాను!" అంటూ నవ్వేసింది.

నిజంగానే వాతావరణం చల్లబడింది.

అతనికి చావు భయం తొలగి ఫ్రీగా బిహేవ్

చేస్తున్నాడు.

"నేనొకమాట చెప్పనా!"

"ఊఁ చెప్పండి!"

"సెక్స్ గురించి థియరీ చెప్పడమెందుకు మీరున్నారుగా. ప్రాక్టికల్స్ మొదలుపెడదాం ఏమంటారు!"

"అబ్బో ఎంతాశ!"

"మీ ఇష్టం, ఈ స్థితిలో థియరీ చెప్పడం అస్సలు కుదరదు!"

"కుదరదా! సరే కుదరదంటున్నారు కాబట్టి ఊఁ" అంటూ అతనిమీద వాలిపోయింది ప్రీతి.

6

ఉదయం ఏడుగంటలు.

నగ్నంగా - స్పృహ తప్పినట్లు నిద్రపోతున్న ప్రీతికి చటుక్కున మెలకువ వచ్చింది. తన అవతారాన్ని చూసుకొని ఆమెకు సిగ్గేసింది.

గబగబా లేచి డ్రెస్ చేసుకొని - ఇంకా నిద్రపోతున్న నరేందర్‌ను లేపింది.

అతని శరీరం చల్లగా తాకింది.

ప్రీతికి భయంతో గుండె వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టింది.

భయంగా అతని ముక్కు దగ్గర వేలుపెట్టి చూసింది.

ఊహుఁ శ్వాస ఆడటంలేదు.

అతను మరణించాడు.

ఆ విషయం ఆమెకు అర్థంకాగానే - అక్కడుండటం ఎంత ప్రమాదమో - ఆమెకు అర్థమై మరుక్షణం అక్కడి

నుండి పలాయనం చిత్తగించింది.

నరేందర్ గది మరీ సంకుల్లో వుంది. విషయం పోలీసులకు తెలియడానికి చాలా సమయం తీసుకోవచ్చు.

ఆ ఆలోచన రాగానే - దారిలో కనిపించిన ఓ పబ్లిక్ టెలిఫోన్ బూత్ లో దూరి త్రిబుల్ జీరోకు రింగ్ చేసి - నరేందర్ చావు విషయం పోలీసులకు తెలియజేసి___ప్రీతి తన దారిన తను వెళ్ళిపోయింది.

ఫోన్ కాల్ అందుకొన్న పోలీసులు తక్షణం నరేందర్ గదిని విజిట్ చేశారు.

ఫోన్ కాల్ నిజమైందనే నిర్ధారణకొచ్చారు.

శవ పంచనామా జరిపి - శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు.

రెండు రోజుల తర్వాత - డాక్టర్ గారు యథాప్రకారంగా నేచురల్ డెత్ అని సర్టిఫికేట్ ఇచ్చారు.

ఈసారి పోలీసులకు డాక్టర్ గారి మీదనే అనుమానమొచ్చి - హైదరాబాదు ఉస్మానియా జనరల్ హాస్పిటల్ నుంచి స్పెషలిస్టు కొరకు రిక్వీజిషన్ ఇచ్చి-ఆయనతో జరిపించారు.

శవానికి మళ్ళీ పోస్టుమార్టం జరిగింది. ఆయనకూడా- నేచురల్ డెత్ అని సర్టిఫికేట్ ఇచ్చారు.

శవం కడుపులో వున్న కంటెంట్స్ - అన్నం, నీరు, విస్కీ, చికెన్ వగైరాలను ఫోరెన్సిక్ సైన్సు లాబొరేటరీకే పంపించారు. వాళ్ళు పరిశోధన జరిపి అందులో ఎటువంటి విషపదార్థం లేదని సెలవిచ్చారు.

పోలీసులు చేసేది లేక యాక్షన్ ఎబేటెడ్ అని వ్రాసుకొని కేసును ముగించారు.

7

రేడియోలో ఢిల్లీనుండి ప్రసారమయ్యే తెలుగువార్తలు వస్తున్నాయి.

సబ్ ఇన్‌స్పెక్టర్ జనార్థన్ వార్తలు వింటూ గెడ్డం గీక్కుంటున్నాడు.

ట్రింగ్ ....ట్రింగ్ .... బెల్ మ్రోగింది.

నౌకరు వెళ్ళి తలుపు తెరిచాడు.

ఒక అందమైన అమ్మాయి లోనికి ప్రవేశించింది.

"రండి! కూర్చోండి!" అంటూ ఆహ్వానించాడు.

ఆమెను అతనెప్పుడూ చూడలేదు.

ఏదైనా పిటీషన్ ఇవ్వడానికి పోలీసు స్టేషన్‌కు వచ్చేవాళ్ళు తను అక్కడ లేకపోతే - స్టేషన్ ఆవరణలోనే వున్న తన క్వార్టర్స్‌కు వచ్చి - బాధలు చెప్పుకోవడం కద్దు.

అలాంటి వాళ్ళలో ఆమె ఒకరు అనుకున్నాడు.

"చెప్పండి! వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ!" అన్నాడు - బ్రష్ నీళ్ళలో కడుగుతూ.

"గత రెండు వారాలనుంచి ఊళ్ళో కొన్ని నేచరల్ డెత్స్ జరిగాయి గుర్తుందా?"

జనార్థన్ అలర్ట్ అయిపోయాడు.

"యస్....యస్.... నేనే ఇన్వెస్టిగేషన్ ఆఫీసరును. దాని గురించి ఏదైనా చెప్పదల్చుకున్నారా?"

"ఔను!"

"చెప్పండి! ఇన్ ఫాక్టు, ఫైల్స్ క్లోజు అయిపోయాయి. అయినా రీ-ఓపెన్ చేస్తాను. కమాన్ చెప్పండి!" అన్నాడు.

ఆ యువతి చెప్పడానికన్నట్టు గొంతు సవరించు

ఉంది.

"అవి నేచురల్ డెత్స్ కావు. ఆ హత్యలన్నింటికి కారణం నేనే!" అన్నది.

జనార్దన్‌కు షాక్ తగిలినట్లు అయింది.

"హత్యలన్నింటికి నువ్వా కారణం! సరెండర్ అయిపోవడానికి వచ్చావా?"

"కాదు, నిజం చెప్పి నా దారిన నేను వెళ్ళిపోవడానికి వచ్చాను."

"నా చేతిలో చిక్కిన తర్వాత నువ్వెక్కడికీ వెళ్ళలేవు. ఇదిసరే ఆ హత్యలు ఎలా చేశావు? ఎందుకు చేశావు? చెప్పు" అతని స్వరం కఠినంగా మారింది.

ఆమె చెప్పసాగింది.

"నా పేరు హిమబిందు."

"ఏమిటీ హిమబిందా.... ఈ పేరు ఎక్కడో విన్నానే! ఎక్కడ... ఎక్కడ.... ఎక్కడ....?"

"ఎక్కడో వినేవుంటారండి! బహుశా మీకు తర్వాత గుర్తుకు రావొచ్చు! పద్మాకర్ గారికైతే తేలికగా గుర్తుకొచ్చేది. నా కేసును ఆయనే డీల్ చేశారు."

"మీ కేసా? అదేమిటి?"

"చెప్తాను. మహేందర్, నరేందర్ అనే నరరూప రాక్షసులు.... రమణి అనే రాక్షసి సహాయంతో హిమబిందు అనే అమ్మాయిని అమానుషంగా రేప్ చేసి—ఆ తర్వాత మర్డర్ చేసి — చట్టం దృష్టిలో పడకుండా, తప్పించుకొని తిరుగుతున్నారు.

"హిమబిందు అనే అమ్మాయినా! యస్.... యస్.... ఆ కేసును నేను చదివాను. అది అన్ డిటెక్టెడ్ కేసుల జాబితాలో చేర్చారు. ఆమెను రేప్ అండ్ మర్డర్

చేసింది వాళ్ళేనా? అయితే తగిన శాస్తే జరిగింది. ఆ హిమబిందు మీకేమౌతుంది. మీ ఇద్దరి పేర్లుకూడా ఒకటేనా! వాళ్ళను చంపాల్సిన అవసరం నీకెందు కొచ్చింది!"

"ఔను మా యిద్దరి పేర్లు ఒక్కటే....ఆమె నా కజిన్, నా ప్రాణస్నేహితురాలు. అందుకే వాళ్ళమీద పగబట్టి తేలికగా ఈ హత్యలు చేశాను!"

"ఏది ఏమైనా మీరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. అది నేరం కాబట్టి మిమ్మల్ని అరెస్టుచెయ్యక తప్పదు. యూ వార్ అండర్ అరెస్టు!" అంటూ ఆమె చేతులను తాడుతో బంధించి - పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి - లాకప్‌లో వేసేసి - తాళం. వేసేసి - తాళం చేతులు సెంట్రీకి ఇచ్చి - తిరిగి ఇంటికొచ్చాడు.

స్నానం వగైరా కార్యక్రమాలు ముగించుకొని— పోలీసుస్టేషన్‌కొచ్చి - ఆత్రుతగా హిమబిందు రేప్ అండ్ మర్డర్ కేసు ఫైలు తిరగేసి చదవడం మొదలుపెట్టాడు.

ఆ ఫైలులో జతచేసి వున్న ఫోటోలను చూసిన జనార్ధన్ ఆశ్చర్యానికి అంతులేదు. ఇప్పుడు లాకప్‌లో వున్న అమ్మాయికి ఆ ఫోటోలకు యేమాత్రం తేడాలేదు.

చనిపోయిన వాళ్ళు తిరిగిరావడం ఎలా సాధ్యం?

జనార్ధన్ ఆశ్చర్యం నుండి తేరుకొని లేచి వచ్చి లాకప్‌లోకి తొంగి చూశాడు.

ఆ అమ్మాయి లాకప్‌లో లేదు.

వేసిన తాళం వేసినట్లుగానే వుంది.

జనార్ధన్ సెంట్రీని కేకేశాడు.

"అమ్మాయి కనిపించడంలేదు. ఎటో పారిపోయింది. లాకప్ తెరువు!" అంటూ అరిచాడు.

సెంట్రీలాకప్ తెరిచాడు.

ఇద్దరూ లోనికి వెళ్ళి చుట్టూ చూశారు.

రూఫ్ కేమైనా వ్రేలాడుతుందేమోనని పైకి చూశారు. వెంటిలేటర్ చువ్వలేమైనా విరిగి వున్నాయేమోనని అటు చూశారు.

ఊహుఁ! అన్నీ సరిగ్గానే వున్నాయి. కానీ అమ్మాయి మాత్రం కనిపించడంలేదు.

అసలు చనిపోయిన అమ్మాయి బ్రతికి రావడమేమిటి? ఇలా వింతగా తప్పించుకోవడమేమిటి?

జనార్ధన్ కు ప్రొద్దుటినుంచి జరిగిన సంఘటనలన్నీ గుర్తొచ్చి - ఒక గంటవరకు తేరుకోలేకపోయాడు.

ప్రొద్దున తనింటికి వచ్చిన అందమైన అమ్మాయి, తను అరెస్టుచేసి లాకప్ లో వేసిన అమ్మాయి..ఆ అమ్మాయి.. ఆ అమ్మాయి.... మై గాడ్ దయ్యం. యస్! ఆ అమ్మాయి దయ్యమే!

అయితే దయ్యాలు వున్నాయి అనేమాట నిజమేనన్న మాట. ఏమిటో? ఇలా జరిగిందీ అని పై ఆఫీసర్ల కు చెప్పినా నమ్మరు. పైగా పిచ్చివాడిక్రింద ట్రీట్ చేస్తారు.

కేసు ఫైలు ముందేసుకొని ఆలోచనలో పడిపోయాడు జనార్ధన్.

—:అయిపోయింది:—